మరో ప్రజా సంకల్పం

సోమవారం, 23 నవంబరు 2026 | Evening News Bulletin | పేజీలు : 4

ప్రతి రోజూ సాయంత్రం మరో ప్రజాసంకల్పం ఈ-పేపర్‌లో వచ్చే సమాచారం కోసం ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి.



లోకేశ్.. జలసిల్ రెడీగా పెట్టుకో!

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Lands - M/s. Hindustan Coca-Cola Beverages Pvt. Ltd., - Allotment of the land to an extent of Acs.50.04 cts covered in Sy. Nos. 34, 43 to 47 of Krishnampalem village, Rambilli Mandal, Anakapalli District, in favour of M/s. Hindustan Coca-Cola Beverages Pvt. Ltd., at Krishnampalem Village, towards setting up of Manufacturing and distribution facility of non-alcoholic Beverage - Orders - Issued.

INDUSTRIES & COMMERCE (INFRA) DEPARTMENT

G.O.Ms.No.19 — Dated:07.02.2024. Read the following:

1. From the Authorized Signatory, M/s Hindustan Coca-Cola Beverages Pvt. Ltd., Letter dt:04.05.2023 and 17.05.2023.
2. G.O.Rt.No.515, Agriculture & Cooperation (Makg.III) Dept., dt.20.07.2023.
3. From the COI, A.P., Single e-file No.INC02-21045/33/2023-I&I-I DOI, (C.No.2109528), dt.02.01.2024.
4. Minutes of the State Investment Promotion Board (SIPB) meeting held on 30.01.2024.

2024 ఫిబ్రవరి 7: అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం కృష్ణంపాలెంలో హిందుస్థాన్ కోకాకోలాకు 50.04 ఎకరాల భూమి కేటాయిస్తూ వైఎస్ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో. **(G.O.Ms.No.19)**

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Industrial Promotion – M/s Indosol Solar Pvt. Ltd. (ISPL) proposes to setup an Integrated solar PV module manufacturing facility along with in-house Float glass manufacturing facility at Ramayapatnam, SPSR Nellore District – Extending a special package of incentives under Mega Project Category - Orders- Issued.

INDUSTRIES AND COMMERCE (P&I) DEPARTMENT

G.O.MS.No.66 — Dated: 15-09-2022. Read the following.

1. From M/s Indosol Solar Pvt. Ltd. (ISPL) dated 27.07.2022
2. Minutes of State Investment Promotion Committee meeting held on 29.08.2022
3. [illegible]es of State Investment Promotion Board meeting held [illegible]09.2022.

2022 సెప్టెంబరు 15: రామాయపట్నం ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పిస్తూ వైఎస్ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో. **(G.O.Ms.No.66)**

కంపెనీలు తెచ్చిందెవరు? క్రెడిట్ చోరుడెవరు?

పరిశ్రమలు, పెట్టుబడులు విషయంలో మంత్రి లోకేష్ మరోసారి పప్పులో కాలేశారు. మ్యాప్ పెట్టి మరీ దొరికిపోయాడు. లోకేష్ ట్వీట్‌కు వైయస్సార్‌సీపీ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. వైయస్ జగన్ సీఎంగా ఉండగా, వైయస్సార్‌సీపీ పాలనలో తెచ్చిన కంపెనీలు, ఉత్పత్తి ప్రారంభించిన సంస్థలనూ లోకేష్ తన ఖాతాలో వేసుకుని క్రెడిట్ చోరీకి పాల్పడిన తీరును ఆధారాలతో సహా ఎండగట్టింది.

మ్యాప్ చూపించావు.. జీవోలు చూపించవా?

జగన్ హయాంలో ఇండోసోల్‌కు ప్రోత్సాహకాలు, కోకాకోలాకు భూమి

- ఇండోసోల్‌కు 2022 సెప్టెంబరు 15నే ప్రత్యేక ప్యాకేజీ
- రామాయపట్నం సోలార్ ప్రాజెక్టుకు సాక్ష్యం జీవో నంబరు 66
- హిందుస్థాన్ కోకాకోలాకు 2024 ఫిబ్రవరి 7నే భూ కేటాయింపు
- రాంబిల్లి మండలం కృష్ణంపాలెంలో 50.04 ఎకరాలు
- జేఎస్‌డబ్ల్యూ నుంచి శ్రీ సిమెంట్ దాకా జగన్ హయాంలోనే
- తేదీలతో సహా ఒప్పందాలు, ప్రాజెక్టు ఫైళ్లు బయటపెట్టాలి
- రెండేళ్లలో 837 మిలియన్ యూనిట్లు తగ్గిన డిస్కంల విద్యుత్ విక్రయాలు
- రాష్ట్ర సొంత పన్ను ఆదాయంలో రెండేళ్ల పెరుగుదల 0.73 శాతమే
- నిరుద్యోగంలో ఏపీ నాలుగో స్థానం నుంచి రెండో స్థానానికి..
- ఏ కంపెనీ ఎంత పెట్టుబడి పెట్టింది? ఎంతమందికి ఉద్యోగాలిచ్చింది?

జీవోలు.. తేదీలు ఏం చెబుతున్నాయి?

ఒక జీవోపై తేదీ 2022 సెప్టెంబరు 15. మరో జీవోపై తేదీ 2024 ఫిబ్రవరి 7. మొదటిది రామాయపట్నంలో ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇచ్చిన ఉత్తర్వు. రెండోది అనకాపల్లి జిల్లాలో హిందుస్థాన్ కోకాకోలాకు 50.04 ఎకరాలు కేటాయించిన ఉత్తర్వు. రెండూ జగన్ ప్రభుత్వ హయాంలోనే వెలువడ్డాయి. పరిశ్రమల మ్యాప్‌ను చూపిస్తూ 'ఇదీ మా ట్రాక్ రికార్డు' అంటూ వైయస్సార్‌సీపీ ఈ రెండు పత్రాలతో ఘాటైన బదులిచ్చింది. ఏ కంపెనీ ఎప్పుడు ముందుకొచ్చింది, ఏ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంది, కూటమి వచ్చాక కొత్తగా ఏం సాధించింది అనే వివరాలను తేదీలతో సహా ప్రజల ముందుంచాలని సవాల్ విసిరింది.



మంత్రి నారా లోకేశ్ చేసిన ప్రకటనకు

- మిగతా 2లో